క్లుప్తంగా

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం



క్యాంటీన్ ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ లావణ్య

కోరుట్ల: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సీడీఎంఏ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోనే మొదటి ఇందిరా మహిళా క్యాంటీన్ కోరుట్ల పట్టణంలో ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, మెప్మా ఏవో శ్రీనివాస్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న సొసైటీ పాలకవర్గం నిరసన



అర్ధనగ్న ప్రదర్శనతో పాలకవర్గం నిరసన

మల్లాపూర్: మండలంలోని సిరిపూర్ సహకార సంఘం ఎదుట నిరాహార దీక్ష చేపట్టిన ప్యాక్స్ చైర్మన్ బద్దం అంజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు మంగళవారం అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ డిమాండ్లపై అధికారులు స్పందించే వరకు నిరసన కొనసాగిస్తామని తెల్పిచెప్పారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు



హిజ్రాలకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై

మల్యాల: ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేశ్‌కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం హిజ్రాలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కొండగట్టుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దని వారికి సూచించారు.

బీజేపీ సభ్యత్వంపై దృష్టి సారించాలి



బొమ్మెనలో సభ్యత్వం చేయిస్తున్న గోపాల్‌రెడ్డి

కథలాపూర్: బీజేపీ సభ్యత్వంపై నాయకులు దృష్టి సారించాలని కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి కోరారు. కథలాపూర్ మండలం బొమ్మెనలో మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పోలింగ్ బూత్ పరిధిలో 200 మందిని సభ్యత్వం చేయించాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిడుగు ఆనంద్‌రెడ్డి, అల్లూరి బాపురెడ్డి, ప్రతాప్‌రెడ్డి, స్వామి, మహేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి



రాములపల్లిలో విప్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

పెగడపల్లి:బతుకమ్మ, దసరా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని రాములపల్లిలో మంగళవారం పర్యటించి దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. అనంతరం స్థానికులు అడ్లూరిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు లక్ష్మీనారాయణ, మహేందర్,మల్లయ్య పాల్గొన్నారు.



కుటుంబ సమేతంగా జరుపుకునే పండుగ



బతుకమ్మ పండుగ వచ్చిందంటే అక్కాచెల్లెళ్లతోపాటు చదువుకునే స్నేహితులం కలిసి ఆడిపాడి ఆనందంగా గడుపుతాం. స్నేహితులతో కలిసి గ్రామశివారులోకి వెళ్లి పువ్వులు తెచ్చుకుంటాం. మధ్యాహ్నం అందరం ఒకచోట ఉండి బతుకమ్మలను పేర్చుతాం. సద్దుల బతుకమ్మను మాత్రం అందరికంటే పెద్దగా పేర్చాలని పోటీపడుతాం. – వేముల మనస్విని, ఇంటర్ విద్యార్థిని, కథలాపూర్

తెలంగాణ ఆడబిడ్డలకే ప్రత్యేకం



పెగడపల్లి: తెలంగాణ ఆడబిడ్డలకే బతుకమ్మ పండుగ ప్రత్యేకం. బతుకమ్మ పండుగ వేడుకలు తొమ్మిది రోజుల పాటు జరుపుకోవడంలో ఎంతో అనుభూతి కలుగుతుంది. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడబిడ్డలు ఇష్టంగా ఆడుకుంటారు. మన జీవన విధానాన్ని బతుకమ్మ తెలుపుతుంది. – కాటం రమ పెగడపల్లి

తొమ్మిది రోజుల పండగ



బతుకమ్మ అంటేనే ప్రకృతి స్వరూపం. మహిళలకు తొమ్మిది రోజుల పండగ. వివిధ రకాల పూలను సేకరించి ప్రతిరోజు గౌరీ దేవిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేస్తాం. గ్రామంలో పట్టణంలోని వాడకట్టులో మహిళలంతా ఒక చోట చేరి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆటలు ఆడుతాం. బతుకమ్మ పండుగ అంటేనే మహిళల్లో ఒక ఆనందాన్ని నింపుతుంది – దువ్వ లావణ్య,జగిత్యాల



గొల్లపల్లి: అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న మహిళలు



రాయికల్ : జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ పూజలు



సారంగాపూర్: హోమంలో భవానీ దీక్షాపరులు



మేడిపల్లిలో నాయకుల పూజలు



ఇబ్రహీంపట్నం: కుంకుమపూజలో మహిళలు



పెగడపల్లిలో భక్తుల పూజలు

ప్రత్యేక పూజలు అన్నదానాలు

కోరుట్ల/ధర్మపురి/రాయికల్/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్/పెగడపల్లి/మల్లాపూర్/గొల్లపల్లి/మేడిపల్లి: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారు మంగళవారం భక్తులకు శాఖాంబరీ అలంకరణ కాత్యాయని అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు,అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు. పలు చోట్ల నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.



ధర్మపురి: కుంకుమపూజలో పాల్గొన్న మహిళలు



జగిత్యాల: సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో వేడుకలు



రాయికల్: బతుకమ్మతో మున్సిపల్ చైర్మన్, వైద్యులు



మెట్‌పల్లిలో బతుకమ్మ సంబరాలు

ఘనంగా బతుకమ్మ సంబురాలు

జగిత్యాల/ధర్మపురి/రాయికల్/మెట్‌పల్లిరూరల్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం: జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో పద్మశాలీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో, రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు, మెట్‌పల్లి మండలం వెల్లుల లో అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,ఇబ్రహీంపట్నంలో స్త్రీ శక్తి మహిళా మండల సమాఖ్య ఆధ్వర్యంలో, కథలాపూర్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.



ఇబ్రహీంపట్నంలో బతుకమ్మలతో మహిళలు



కథలాపూర్: బతుకమ్మలతో విద్యార్థినులు

బతుకమ్మ పండుగకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

• ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల: బతుకమ్మ పండుగకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని మత్తడి చెరువు, సూరప్ప చెరువు వద్ద నిర్మించిన బతుకమ్మ ఘాట్లను మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మల్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు, నాయకులతో సమావేశమయ్యారు. బతుకమ్మ పండుగకు విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. బతుకమ్మ, దసరా ఉత్సవాల్లో అవాంతరనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముమ్మరంగా గస్తీ ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. కార్యక్రమంలో సీఐ నీలం రవి, ఎంపీవో ప్రవీణ్, కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, శనిగరపు తిరుపతి, వీరబత్తిని ప్రతాప్,హరినాథ్ పాల్గొన్నారు.

పండుగల ఏర్పాట్లు వేగవంతం చేయండి

సారంగాపూర్: సద్దుల బతుకమ్మ, దసరా పండగకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో సద్దుల బతుకమ్మ, దసరా పండగల ఏర్పాట్లపై ఆయన ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత బతుకమ్మ పండగ రోజు అవసరమైన మేర వీది దీపాలను ఏర్పాటు చేయాలని, వీటిని బతుకమ్మలను నిమజ్జనం చేసే దారి పొడవున కూడ ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. బతుకమ్మ ఘాట్‌లను శుభ్రంగా ఉంచడంతో పాటు, ఘాట్‌వద్ద సానిటేషన్ చేయించాలని, రోజు వారిగా ఏర్పాట్లపై పంచాయతీ కార్యదర్శులు ఫోటోలను అధికారులకు పంపించాలని సూచించారు. దసర పండగ రోజు కూడ శమీ వృక్షం వద్ద, పూజల వద్ద ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో ఎంపీవో శశికుమార్‌రెడ్డి, పంచాయతీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

బతుకమ్మ, దసరా పండుగకు ఏర్పాట్లు చేయాలి

ఇబ్రహీంపట్నం: మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ, దసరా పండుగ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామపంచాయతీల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. బతుకమ్మ ఘాట్‌ల వద్ద పిచ్చి మొక్కలను తొలగించి, శానిటేషన్ చేసి శుభ్రంగా ఉంచాలని వీదీ దీపాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీల ప్రత్యేకాధికారులు రాజ్‌కుమార్, అరుణశ్రీ, కార్యదర్శులు పాల్గొన్నారు.

మాదిగల నిరసన కార్యక్రమానికి భారీగా తరలిరావాలి

ధర్మపురి: ప్రభుత్వానికి వ్యతిరేకంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం తలపెడుతున్న మాదిగల నిరసన కార్యక్రమానికి భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు చెందోలి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ధర్మపురి పట్టణంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే ఎస్సీ వర్గీకరణను ముందుగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తానని మాట ఇచ్చిన సీఎం మాట తప్పారన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమిత్, కట్ల శేఖర్, ఉపారపు రాజనర్సు, గణేశ్, నరేందర్ పాల్గొన్నారు.

సంస్థ ఆశయాల అనుగుణంగా పనిచేస్తా

వెల్గటూర్ : సమాచార హక్కు రక్షణ చట్టం సంస్థ జిల్లా అధ్యక్షుడిగా కుషనపల్లి రాజేందర్‌ను నియమిస్తూ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంగర్ల కమలాకర్ మంగళవారం నియామకపత్రం అందించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అవినీతి అక్రమాలను వెలికితీసి సమాజ అభివృద్ధికి తోడ్పడడమే సంస్థ ఆశయమని తెలిపారు. తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

పశువైద్యాధికారికి సత్కారం

జగిత్యాల: జిల్లా పశువైద్య సంవర్ధక శాఖ అధికారి ఎస్ఎల్.మనోహర్ ఉపసంచాలకులుగా పదోన్నతి బాధ్యతలు చేపట్టగా మంగళవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నిరయన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్, రాజేందర్ రెడ్డి, సునీల్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

బస్సులు రాక ఇక్కట్లు

కథలాపూర్: మండలంలోని చింతకుంట, పెగ్గెర్ల, భూషణరావుపేట, ఊటిపెల్లి, కోనాపూర్ గ్రామాలకు వారం రోజులుగా ఆర్టీసీ బస్సు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ ఐదు గ్రామాలకు గతంలో కోరుట్ల డిపో నుంచి బస్సులు వచ్చేవని, దసరా, బతుకమ్మ పండుగలకు వస్తువులు కొనుగోలు చేసేందుకు పట్టణ ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బందిగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వయోవృద్ధులను విస్మరిస్తే జైలుకే

జగిత్యాల: వయోవృద్ధులను విస్మరిస్తే జైలుకెళ్లాల్సి ఉంటుందని ఆర్డీవో ఏవో తఫజుల్ హుస్సేన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన నర్సమ్మ అనే వృద్ధురాలు ఐదుగురు కొడుకులు పట్టించుకోవడం లేదని ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వయోవృద్ధుల రక్షణ చట్టం కింద కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో విశ్వనాథం, ప్రకాశ్, గంగాధర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగులకు సన్మానం

ఇబ్రహీంపట్నం: మండల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసి బదిలీపై వెళ్లిన సీనియర్ అసిస్టెంట్ అనురాధ, ఆర్ఐ గంగాధర్, ఆఫీస్ సబార్డినేట్ శోభ ను మంగళవారం సన్మానించారు. సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, డెప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఆర్ఐలు రమేశ్, రేవంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చింతకింది నర్సయ్యకు నివాళి

మేడిపల్లి: రైతాంగ సాయుధ పోరాటం, బీడీ కార్మికుల సమస్యలు, సీపీఐ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు కామ్రేడ్ చింతకింది నర్సయ్య అని సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి మునుగూరు హనుమంతు అన్నారు. మండలంలోని కొండాపూర్‌లో నర్సయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించారు. కార్మికుల సమస్యలపై పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎదులాపురం గంగారాజం, పిట్టల నారాయణ, మునుగురు గంగ నర్సయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, శ్రీగాద దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథపూర్‌కు కొనుగోలు కేంద్రం మంజూరు

రాయికల్: మండలంలోని జగన్నాథపూర్ గ్రామానికి ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇటీవల కలెక్టర్‌కు లేఖ రాశారు. స్పందించిన కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మెడిసిన్‌లో మూటపల్లి విద్యార్థినికి సీటు

రాయికల్: మండలంలోని మూటపల్లి గ్రామానికి చెందిన ముక్కెర శ్రీచందన 2024 మెడిసిన్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 445 మార్కులు సాధించి సికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. శ్రీచందన తల్లిదండ్రులు ముక్కెర శేఖర్, విజయలక్ష్మీ ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడం విశేషం. ఈ సందర్భంగా శ్రీచందనను మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, ఉపసర్పంచ్ లక్ష్మణ్ అభినందించారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కోరుట్ల: పట్టణంలోని అయిలాపూర్ రోడ్‌లో ఆరెల్లి కిషోర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాదర్ గౌడ్, నాయకులు ఎంబేరి సత్యనారాయణ, విజయ్, శ్రీనివాస్, సాయి, గణేష్, కిషన్, భాస్కర్, లక్ష్మణ్‌పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలకు కాంగ్రెస్ నాయకుల విరాళం

బుగ్గారం: బతుకమ్మ,దసరా పండుగల నేపథ్యంలో గ్రామంలో నిర్వహించే వేడుకల్లో భాగంగా వివిధ ఏర్పాట్ల నిమిత్తం స్థానిక కాంగ్రెస్ నాయకులు విరాళం అందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మొదటిసారిగా నిర్వహించే ఈ వేడుకలను నిర్వహించడానికి గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులు అంతా కలిసి తమ పార్టీ తరఫున రూ. 25000 పంచాయతీ కార్యదర్శి అక్బర్‌కు అందించారు. కార్యక్రమంలో నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

'సొసైటీ పాలకవర్గం దీక్ష చేయడం సరికాదు'

మల్లాపూర్: సిరిపూర్ ప్యాక్స్ చైర్మన్, డైరెక్టర్లు దీక్ష చేయడం సరికాదని మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు. సిరిపూర్ సహకార సంఘం పరిధిలోని రైతులను, ఖాతాదారులను తప్పుదోవ పట్టించేందుకే దీక్ష చేస్తున్నారని దుయ్యబట్టారు. మీ హాయంలో జరిగిన అవినీతి, నిధుల దుర్వినియోగంపైనే అధికారులు విచారణ చేసి రికవరీ చేసేందుకే సర్‌చార్జీ నోటీసు ఇచ్చారన్నారు. సమావేశంలో నాయకులు ఏలేటి అంజన్న, గడ్డం శ్రీధర్‌రెడ్డి, నల్ల శ్రీనివాస్, సోమ నాగార్జునరెడ్డి, ఏనుగు మాధవ్ రెడ్డి, కోట రాజు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిస్తే జైలుకే

జగిత్యాలక్రైం: మద్యం తాగి వానలు జైలుకు వెళ్లడం తప్పదని ట్రాఫిక్ ఎస్సై మల్లేశ్ అన్నారు మంగళవారం రాత్రి జగిత్యాల పాత బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి, మద్యం తాగిన వారిపై కేసు నమోదు చేశారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ఉత్సవ విగ్రహాలతో తరలివస్తున్న భక్తులు

మల్లాపూర్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ అర్చకులు మాధవచార్యుల బృందం స్వామి వారికి నిత్యహోమం, వాస్తుదోషం, బలిహరణం, లక్ష్మీపూజ, తీర్థప్రసాద వితరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకీసేవతో ఊరేగించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ సంగ గంగరాజం, వైస్ చైర్మన్ ఇల్లెందుల తుక్కారాం, ఏఎంసీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం, స్థానిక నాయకులు కొంపెల్లి రాకేశ్, ముష్కరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో జిల్లా వాసులకు చోటు

రాయికల్: పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా రాయికల్‌కు చెందిన పొన్నం రమేశ్, అల్లీపూర్‌కు చెందిన బొమ్మకంటి రవికుమార్, కార్యదర్శులుగా గాజంగి రాజేశం, లక్కాడి రాజిరెడ్డి ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వీరిని ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం:పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మండలంలోని కొమటికొండాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం హైస్కూల్ ఉపాధ్యాయులు బొమ్మెన చిన్నయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి వెంకటశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మెన చిన్నయ్యలను పలువురు అభినందించినట్లు తెలిపారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లింగాల శంకర్

మల్యాల: మండలంలోని తక్కళ్లపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లింగాల శంకర్‌ను పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ఆనంద రావు, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు ధన్నెపునేని వేణుగోపాల్‌రావు శంకర్‌ను అభినందించారు. తన నియామకానికి కృషి చేసిన వారికి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమావేశమైన గురువులు, పూర్వ విద్యార్థులు

పెగడపల్లి:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992–1993 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 32 ఏళ్ల తరువాత కలుసుకున్న బాల్య మిత్రులంతా పాత తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనాడు చదువు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి, మెమొంటోలను అందజేసి గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం అందరు కలిసి సంహపంక్తి భోజనాలు చేసి రోజంతా ఆటపాటలతో గడిపారు.